శ్రీ గాయత్రీ కవచమ్ (నారాయణో ఉవాచ)


- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



శ్రీ గాయత్రీ కవచమ్ - భావార్థముతో -

నారద ఉవాచ:

01. స్వామిన్ సర్వజగన్నాధ సంశయోఽస్తి మమ ప్రభో।
చతుషష్టి కళాభిజ్ఞ పాతకా ద్యోగవిద్వర॥

ఒకప్పుడు నారద మహర్షి విష్ణు భగవానుని, జగదీశ్వరా, చతుషష్టి కళలలోనూ, యోగ శాస్త్రములోను నిష్ణాతులైనవారు ఎవరు. ఈ సందేహమును తీర్చండి.

02. ముచ్యతే కేన పుణ్యేన బ్రహ్మరూపః కథం భవేత్।
దేహశ్చ దేవతారూపో మంత్ర రూపో విశేషతః॥

ఏ పుణ్య కార్యముతో జీవులు ముక్తి పొంది, బ్రహ్మస్వరూపులౌతారు. ఏ మంత్ర స్మరణము వలన వారి శరీరము పవిత్రమైనదిగా మారుతుంది.

03. కర్మత చ్ఛ్రోతు మిచ్ఛామి న్యాసం చ విధిపూర్వకమ్।
ఋషి శ్ఛందోఽధి దైవంచ ధ్యానం చ విధివ త్ప్రభో॥

ఆ మంత్రమును పఠించవలసిన విధానమును, ప్రకటించిన ఋషి గురించి, ఛందస్సును, మరియు ఆ మంత్ర దేవతను గురించి వినగోరుతున్నాను. కావున దయచేసి తెలుపండి.

నారాయణ ఉవాచ:

04. అస్త్యేకం పరమం గుహ్యం గాయత్రీ కవచం తథా।
పఠనాత్ ధారణాన్ మర్త్య స్సర్వపాపైః ప్రముచ్యతే॥

అప్పుడు నారాయణుడు నారదునితో, పరమపవిత్రమైన, జీవుల పాపములను తొలగించగల శ్రీ గాయత్రీ కవచమును నీకు వివరించుచున్నాను, శ్రద్ధతో వినుము.

05. సర్వాంకామ నవాప్నోతి దేవీ రూపశ్చ జాయతే।
గాయత్రీ కవచస్యాస్య బ్రహ్మ విష్ణు మహేశ్వరాః॥

జీవుల సకల కోరికల రూపమే గాయత్రీ స్వరూపము. గాయత్రీ కవచమును ప్రకటించిన ఋషులు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు.

06. ఋషయో ఋగ్యజుస్సామాథర్వ చ్ఛందాంసి నారద।
బ్రహ్మరూపా దేవతోక్తా గాయత్రీ పరమా కళా।

ఋగ్, యజు, సామ, అథర్వ వేదములు ఛందస్సు. ఈ కవచము పరాదేవతయైన శ్రీ గాయత్రీ దేవిని ఉద్దేశించినది.

07. తద్బీజం భర్గ ఇత్యేషా శక్తి రుక్తా మనీషిభిః।
కీలకంచ ధియః ప్రోక్తం మోక్షార్ధే వినియోజనమ్॥

భర్గ రూపము బీజముగా ఉంది. గాయత్రీ దేవి ఆ రూపమునకు మూలముగా ప్రకాశిస్తూ, కీలకము అద్భుతమైన పలుకులుగా, ముక్తిని ప్రసాదించునది గాయత్రీ కవచము.

08. చతుర్భిర్హృదయం ప్రోక్తం త్రిభి ర్వర్ణై శ్శిర స్మృతమ్।
చతుర్భిస్స్యాచ్ఛిఖా పశ్చాత్రిభిస్తు కవచం స్మృతమ్॥

నాలుగు సార్లు హృదయమును, నాలుగు సార్లు శిరసును, అయిదు సార్లు కేశములను స్పృశించి, పిదప మూడుసార్లు గాయత్రీ కవచమును స్మరించవలెను.

09. చతుర్భి ర్నేత్ర ముద్దిష్టం చతుర్భిస్స్యాత్తదస్త్రకమ్।
అథ ధ్యానం ప్రవక్ష్యామి సాధకాభీష్టదాయకమ్॥

నేత్రములను నాలుగుసార్లు స్పృశించి, నాలుగు సార్లు అమ్మ చేతులలోని బాణమును స్మరించి సాధకుడు తన అభీష్ట సిద్ధి కొరకు, ఈ ధ్యానమును చేయవలెను.

10. ముక్తా విద్రుమ హేమ నీల ధవళ చ్ఛాయైె ర్ముఖై స్త్రీక్షణైః
యుక్తామిందు నిబద్ధ రత్న మకుటాం తత్వార్థ వర్ణాత్మికామ్।
గాయత్రీం వరదాభయాం కుశకశాశ్శుభ్రం కపాలం గదాం
శంఖం చక్ర మథారవింద యుగళం హస్తైర్వహంతీం భజే॥

ముత్యము, పసుపు నీలమణి, స్వర్ణము, నీలము, ధవళ వర్ణములతో కూడిన ముఖములతో ప్రకాశిస్తూ, త్రినేత్రములతో, మణి మాణిక్యములు కూర్చబడిన కిరీటముతో, శిరసున చంద్రరేఖతో, హస్తములలో కపాలము, గద, శంఖము, చక్రము, రెండు కమలములను ధరించిన శ్రీ గాయత్రీ దేవిని ప్రార్థిస్తున్నాను.

11. గాయత్రీ పూర్వతః పాతు సావిత్రీ పాతు దక్షిణే।
బ్రహ్మ సంధ్యాతు మే పశ్చాదుత్తరాయాం సరస్వతీ॥

నా తూర్పు దిక్కును గాయత్రీ దేవి, దక్షిణ దిక్కును సావిత్రీ దేవి, బ్రహ్మస్వరూపిణి నా పశ్చిమ దిక్కును, సరస్వతీ దేవి నా ఉత్తరదిక్కును సంరక్షించుగాక.

12. పార్వతీ మే దిశం రాక్షే త్పావకీం జలశాయినీ।
యాతూధానీం దిశం రక్షే ద్యాతుధాన భయంకరీ॥

పార్వతీదేవి జలమునుండి, అసురులకు భయంకరరూపిణియైన మాత అసురులనుండి నన్ను రక్షించుగాక.

13. పావమానీం దిశం రక్షేత్పవమాన విలాసినీ।
దిశం రౌద్రీంచ మే పాతు రుద్రాణీ రుద్ర రూపిణీ॥

అగ్నిస్వరూపమైన దేవి అగ్ని కీలలనుండి, రుద్ర స్వరూపమై భయంకరమైన రుద్రాణీ దేవి నన్ను అన్ని దిక్కులనుండి రక్షించుగాక.

14. ఊర్ధ్వం బ్రహ్మాణీ మే రక్షే దధస్తా ద్వైష్ణవీ తథా।
ఏవం దశ దిశో రక్షే త్సర్వాంగం భువనేశ్వరీ॥

బ్రహ్మాణీ ఊర్ధ్వ దిక్కును, వైష్ణవి అధో దిక్కును, జగన్మాత అయిన భువనేశ్వరి పది దిక్కులనుండి నా సర్వాంగములను రక్షించుగాక.

15. తత్పదం పాతు మే పాదౌ జంఘే మే సవితుఃపదమ్।
వరేణ్యం కటి దేశేతు నాభిం భర్గ స్తథైవచ॥

మాత పవిత్ర పాదములు నా పాదములను, నా జంఘములను సూర్యపాదములు, ఆమె ప్రకాశము నా కటి భాగమును, ఉదర భాగమును రక్షించుగాక.

19. దేవస్య మే తద్ధృదయం ధీమహీతి చ గల్లయోః।
ధియః పదం చ మే నేత్రే యః పదం మే లలాటకమ్॥

దేవతలు నా హృదయమును, సర్వోన్నతురాలు నా గళభాగమును, జ్ఞానప్రదాయిని నా నాలుకను, ఈ స్తోత్రము నా నేత్రములను, ఫాల భాగమును రక్షించుగాక.

20. నః పదం పాతు మే మూర్ధ్ని శిఖాయాం మే ప్రచోదయాత్।
తత్పదం పాతు మూర్ధానం సకారః పాతు ఫాలకమ్॥

ఈ పదము నా కను రెప్పలను కాపాడి నా జ్ఞానమును వృద్ధి పరచి, ' స ' అనే పదము నా శిరస్సును లలాటమును రక్షించుగాక.

21. చక్షుషీతు వికారార్ణో తుకారస్తు కపోలయోః।
నాసాపుటం వకారార్ణో రకారస్తు ముఖే తథా॥

" వి " అనే అక్షరము నా నేత్రములను " తు " అనే అక్షరము నా కపోలములను, " వ " అనే అక్షరము నా నాసికను, " ర " అనే అక్షరము నా ముఖమును రక్షించుగాక.

22. ణికార ఊర్ధ్వ మోష్ఠంతు యకారస్త్వ ధరోష్ఠకమ్।
ఆస్యమధ్యేభకారార్ణో గోకార శ్చుబుకే తథా॥

" ణి " అనే అక్షరము నా పై పెదవిని, " య " అనే అక్షరము కా క్రింది పెదవిని, " భ " అనే అక్షరము నా మధ్య భాగమును, " గ " అనే అక్షరము నా చుబుక భాగమును రక్షించుగాక.

23. దేకారః కంఠ దేశేతు వకార స్స్కంధ దేశకమ్।
స్యకారో దక్షిణం హస్తం ధీకారో వామ హస్తకమ్॥

" ధే " అనే అక్షరము నా గళమును, " వ " అనే అక్షరము నా భుజములను, " శ్య " అనే అక్షరము నా కుడి హస్తమును, " ధి " అనే అక్షరము నా వామ హస్తమును రక్షించుగాక.

24. మకారో హృదయం రక్షేద్ధికార ఉదరే తథా।
ధికారో నాభి దేశేతు యోకారస్తు కటిం తథా॥

" మ " కారము హృదయమును, " హీ " కారము ఉదర భాగమును, " ధి " కారము నాభిదేశమును, " యో " కారము నా కటి భాగమును రక్షించుగాక.

25. గుహ్యం రక్షతు యోకార ఊరూ ద్వౌ నః పదాక్షరమ్।
ప్రకారో జానునీ రక్షే చ్చోకారో జంఘ దేశకమ్॥

" యో " కారము నా గుహ్య భాగమును, స్తోత్ర పదాక్షరములు ఊరు భాగములను, " ప్ర " అను అక్షరము మోకాళ్ళను, " చో " అను అక్షరము నా జంఘములను రక్షించుగాక.

26. దకారం గుల్ఫ దేశేతు యాకారః పదయుగ్మకమ్।
తకార వ్యంజనం చైవ సర్వాంగే మే సదావతు॥

" ద " కారము నా గుల్ఫములను, " యా " అను అక్షరము నా పాదములను, " త " కారము నా ఆహారములను, నిత్యస్వరపిణియైన దేవి నా అన్ని శరీర భాగములను రక్షించుగాక.

27. ఇదంతు కవచం దివ్యం బాధా శత వినాశనమ్।
చతుష్షష్టి కళా విద్యాదాయకం మోక్షకారకమ్॥

ఈ పవిత్రమైన కవచము అన్ని బాధలను తొలగించునది, చతుష్షష్టి కళలను, ముక్తిని ప్రసాదించునది.

28. ముచ్యతే సర్వ పాపేభ్యః పరం బ్రహ్మాధిగచ్ఛతి।
పఠనా చ్ఛ్రవణా ద్వాపి గో సహస్ర ఫలం లభేత్॥

పరమ పవిత్రమైన ఈ స్తోత్రమును వినినా, పఠించినా, సమస్త పాపములు తొలగిపోయి, పరబ్రహ్మమువైపు పయనిస్తారు.

– – – === – – –

– – ఇతి శ్రీ దేవీ భాగవతాంతర్గత " గాయత్రీ కవచం " సంపూర్ణమ్ – –

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)